


మైమరచి దురభి భావం పెంచుకోకండి.
భూమికీ, గాలికీ, నీటికీ, మరియే యితర ప్రాణులకు
లేని పక్షపాతము, జీవకలహమూ, మారణకాండ మన కెందులకు!

– అని అనగానే అక్కడున్న హిందూ ముస్లిము భక్తులు కొందరు సద్యోభక్తులయ్యారు. సమాధానపడ్డారు. కానీ మతమౌఢ్యం కల కులపెద్దలు, మూర్ఖత్వం గల గ్రామపెద్దలు తిరస్కరించారు. సాయిబాబాను ఊరి బావిలో నీళ్ళు తాగరాదని శాసించారు. బాబాకు కించెత్తు కోపం కూడా రాలేదు. చిరునవ్వు నవ్వుతూ ఊరిచివరకు వెళ్ళి గొడ్ల నిమిత్తం ఏర్పరచిన పశువుల తొట్టెలోని నీరు త్రాగేవారు. ఆ నీరు త్రాగవద్దనీ, తనకు వేరే మంచినీరు తీసుకువచ్చి యిస్తానని మహల్సాపతి వేడుకున్ననూ బాబా అంగీకరించలేదు. ఆత్మవంచనా పరాయణత్వం తొలగిన తరువాత అలాగే చేస్తాను.

అమాయకుడా! మనమందరమూ పశువులమే. వాటికి నాలుగు కాళ్ళున్నాయ్. మనకు రెండు కాళ్ళూ రెండు చేతులూ ఉన్నాయ్. మనం చిన్నప్పుడు ఈ నాల్గింటితోనూ నేల ప్రాకిన వాళ్ళమే. వాటికి కొమ్ములుంటే మనకు అహంకారం ఉంది. దురభిమానం అనే రెండు కనబడని కొమ్ములున్నాయి. మనం ధాన్యం తిన్నా, అవి గడ్డి తిన్నా అవి రెండూ ఒక పంటలోనివే! అవి మనుషులకు బానిసలైతే, మనుషులు ఆశలకు బానిసలు. అవి రాటకు బంధించబడినాయి. మనమంతా సంసారానికి బంధింపబడినాం. అవి నోరులేని, మూగజీవులు. మనమూ అంతే, అధికారుల వద్దా, భార్యాపిల్లల దగ్గరా నోరెత్తలేం. ఇక తోక అంటావా, అది దాని శరీరానికే అంటిపెట్టుకుని ఉంటుంది. మనకది కొంచెం ఎడంగా వెనకాలే ఉంటుంది అన్నారు. బాబాగారికి చమత్కారంగా మాట్లాడడం బాగా తెలుసు – నవ్వుతూ, 'నీవు నాకు ఉన్నట్టు' – అని మళ్ళీ నవ్వారు. 'ఓ అమాయక మహల్సాపతీ! సృష్టిలోని సమస్త ప్రాణి కోటులూ పశువులేనయ్యా. అందువల్లనే సర్వేశ్వరుణ్ణి పశుపతి అన్నారుగానీ నరపతీ, మానవపతీ అనలేదు' అంటూ మహల్సాపతి ఆవేదనను మ్రాన్పివేశారు. ఊరిలోని ప్రతిఘటనలు అలాగే ఉన్నాయ్. వారికి భిక్ష వేసేవారు కాదు. మహల్సా పతికి బాధగా ఉండేది. 'మహల్సా! నాకేమీ బాధ లేదు, మా గురువుగారూ నేనూ కొన్నాళ్ళు వేపాకులే తిని బ్రతికాం. నిరాహారులమై అడవుల్లోకి వెళ్ళి తపస్సు చేసుకుంటూ ఉండేవాళ్ళం.

క్రమంగా షిర్డీ జనులు బాబాకు పరమభక్తులై పోయారు. పరమ భక్తురాలైన బాయిజా బాయి బాబా కోసం అన్నం, రొట్టెలూ గంపలో వేసుకుని వెళ్ళేది. ఒక్కొక్కప్పుడూ బాబా మసీదులో ఉండేవారు కాదు. అలా ఆమె అన్నం గంపను నెత్తిమీద పెట్టుకుని అడవులకు వెళ్ళి, బాబాను వెదికి పట్టుకుని భోజనం తినిపించేది. చీరచెంగుతో బాబాకు ఎండ తగులకుండా పైగా పట్టుకునేది. ఒక్కొక్కప్పుడు బాగా రాళ్ళూ రప్పలున్న చెట్ల గుబురుల మధ్యనుండే బాబాను చూచేది. ఒక్కొక్కప్పు డాయన ధ్యానంలో ఉండిపోయేవారు. తిరిగి వారు కళ్ళు తెరిచేదాకా ఉండి అన్నం తినిపించేది. బాబా బాయిజాబాయి భక్తిని పరీక్షించేవారో ఏమో! ఆమెయొక్క మానవీయ మమతనూ, అంకితభక్తినీ గుర్తించి, తన అపారమైన దయతో తోడపుట్టినవానిగా భావించారు. ఆమెకు తమ్మునిగా లాలించేవారు. ఆమె కొడుకు 'తాత్యా'కు మేనమామగా మారిపోయారు. తాత్యా బాబానుండి విడిచి ఉండేవాడు కాదు. బాబా కూడా తాత్యా పట్ల అలాగే ఉండేవారు. ఆ బంధం ఎలాటిదంటే 'తాత్యా' అనారోగ్య వాతబడి చివరి దశలో ఉన్నప్పుడు బాబా తన ప్రాణాలనొడ్డి తాత్యాను బ్రతికించారు.



షిర్డీ మొదటిసారి వచ్చినప్పట్నుంచీ అనగా 1854 సం॥ము వసంత ఋతువు నందు ఉదయపువేళ, సూర్యుడు తేజోపుంజమై ఉన్నట్టు ఒకానొక వేపచెట్టు క్రింద ధ్యానదీక్షలో ఉంటూ షిరిడీ ప్రజలకు తొలి దర్శన మిచ్చినట్టు ప్రత్యక్షమయ్యారు. పగలు ఎవరినీ పలుక రించేవారు కాదు, రాత్రి ఎవరినీ ఆశ్రయించే వారు కాదు. ఇలా కొన్ని రోజులుండి ఎక్కడికి వెళ్ళారో ఎవరికీ తెలియదు. చాంద్‌పటేల్ కుటుంబ సభ్యులు వివాహం నిమిత్తార్థమై షిర్డీ వస్తూ, పటేల్, బాబాను కూడా తమతో పెళ్ళికి రమ్మని అర్థించడం, బాబా పెళ్ళివారి బండ్లలో వచ్చి, ఖండోబా ఆలయం వద్ద బండ్లను నిలిపి, పెళ్ళివారు అందరూ దిగడంతో బ్రహ్మతేజస్సు ఉట్టిపడే ఆ ఫకీరుబాబు కూడా దిగాడు. ఆ గుడి పూజారి వస్తూన్న వారిలో మహా తేజస్సంపన్నుని చూసి ఆశ్చర్యపోతూ, ఆనందం ఉబ్బితబ్బిబ్బుడై భక్తి భావం పులక రించి, రెండు మూడు సంవత్సరాల క్రితం షిర్డీలోని వేపచెట్టు క్రింద బండమీద కూర్చుని ధ్యాననిష్ఠలో ఉన్న మహాత్ముడితడేనని గుర్తించి పరుగు పరుగున ఎదురు వచ్చి, ముకుళిత హస్తాలతో, 'ఆవో సాయీ' అన్నాడు. అక్కడి వారంతా అమితా నందకందితులై సాయిబాబా సాయినాధా అని పిలుచుకోవడంలో మురిసిపోయారు.

సాయిబాబా ఆశీస్సులతో వివాహం వైభవంగా జరిగిపోతుంది. పెళ్ళివారందరూ బళ్ళు కట్టుకుని వెళ్ళిపోతున్నారు. బాబా కూడా బయల్దేరి వెడతారేమోనన్న భయంతో, మహల్సాపతి మరికొందరు ఊరి పెద్దలు జగదోద్ధారకునిగా వెలిగిపోతున్న 'బాబా'ను

# దక్షిణ భారతంలో సాయీ ప్రచారమునకు అంకురార్పణ జరిపి, చెన్నపట్టణంలో సాయీ మందిరం నిర్మించిన
# నరసింహస్వామి!

మహారాష్ట్రలో తక్క భారతదేశంలోని యితర రాష్ట్రాల్లో షిర్డీ సాయిబాబా ప్రచారం జరుగలేదు. ఎవరు అంతగా ఆ మహా సాధువరేణ్యునినెరుగరు. 'వటపత్ర సాయికీ వరహాల లాలీ' అనే లాలి పాట బుల్లి బుడతడి నుంచీ ముదుసలి వారి వరకూ వారి నోళ్ళలో రవళిస్తున్నప్పటికినీ, వటపత్ర సాయిని బాలకృష్ణునిగానే తలిచేవారు.

కావ్యకంఠ గణపతి మునిరచనలు చదివి, ఆధ్యాత్మిక మార్గం వైపు దృష్టి నిగిడ్చిన శ్రోత్రియ అయ్యరు కుటుంబీకుడు నరసింహ అయ్యర్. భగవత్ చింతనతో రమణాశ్రమం, అరుణాచలేశ్వరుణ్ణి ఆదిగాగల దేవతలను దర్శిస్తూ, షిరిడీలో ఓ మహత్తర యోగి మహరాజ్ ఉన్నారనీ, ఆయన లీలలు అనంతమనీ, సామాన్యుల పాలిట కల్పవృక్షమనీ, హిందూ, ముస్లిముల్లోని అసంఖ్యాకమైన భక్తులు 'సాయిరాం సాయిరాం' అని స్మరిస్తారని తెలుసు కున్నారు.



అప్పటికే ఆయనకు వృద్ధాప్యం వచ్చింది. ఈశ్వర భక్తుడైన నరసింహ అయ్యర్ **'ఈశా' 'ఈశా'** పలుమారులు అనుకోవడంతో ఆ ఉచ్ఛారణం 'సాయి సాయి' అని మనస్సు ప్రతిధ్వనించేది. ఆయన అత్యంత భక్తితో షిర్డీ వెళ్ళి, ముందుగా సాయి అనుచరుడు అబ్దుల్లాను కలుసుకుని సాయి లీలా విశేషములన్నిటిని తెలుసు కున్నారు. మనసుల్లో 'సాయిముద్ర' ఘనంగా పడిపోయింది. సాయిని మదిలో కొలువుగా చేసుకున్నారు. ఆయన సాయినాధుని పటంతో చెన్నపట్నం వచ్చి ఓ గదిలో చిన్నగా సాయిమందిరం నెలకొల్పారు. పదుగురూ రావడం ఆరంభించేసరికి 'ఆల్ ఇం డియా సాయి సమాజ్' అను పేరిట కార్యక్రమాలను, చేస్తూ మరోప్రక్క మద్రాసు రాష్ట్రంలోని జిల్లాల్లో సాయిప్రచారం చేయడం ప్రారంభించారు. ఆయన ప్రారంభించిన వేళావిశేషమేమోగానీ, మద్రాసులోని మైలాపూర్‌లో సాయిమందిరం దక్షిణ దేశానికే ప్రసిద్ధసాయిమందిరంగా రూపు దిద్దుకొన్నది. దినదినప్రవర్థమానంగా సాయినాధుని సమాధి మందిరం షిర్డీలో ఉన్నట్లుగానీ సాయీ విగ్రహం, ప్రక్కన హుండీ, హుండీనానుకుని ధుని, నాలుగు వేళలా హారతులు, ఆవెనుక స్థాపకుడు నరసింహస్వామి సమాధి మందిరం, ఓప్రక్క సమావేశ ధ్యానమునకు హాలు, వంటసాల – ఇలా ఇలా సంవత్సరం సంవత్సరమూ ఏదో అభివృద్ధి జరుగుతూనే ఉంది. షిర్డీలోని సాయి సమాధి, హాలులో గోడలకు తగిలించిన సాయిభక్తుల ఫోటోల్లో నరసింహస్వామి, ఫోటో కూడా ఉంది. సాయి ప్రచారం చేసినందులకు షిర్డీలో వారి బూటే, శ్యామా, మహల్సాపతి స్థాయి సాయి భక్తులుగా నరసింహస్వామిని గుర్తించడం మనకెంతో గౌరవ స్థానం యిచ్చినట్లయింది.

ఇక్కడే ఈ షిర్డీలోనే ఉండమని ప్రార్థించడంతో షిర్డీలోనే 'సాయి' స్థిరవాసం ఉండిపోయారు. 1918 సంవత్సరం విజయదశమి రోజున సమాధి చెందేవరకూ సాయిబాబా షిర్డీలోనే ఉండిపోయారు.

దేశపటంలో ఓ చిన్న బిందు ప్రమాణంగా ఓ యాభైకి మించని కుటుంబాలతో ఉన్న ఆ షిర్డీ గ్రామం చుక్కల పర్వతంలా నక్షత్ర మండలంలా భాసిల్లుతూన్న గ్రామం ప్రపంచంలోనే ఓ మహా దివ్య క్షేత్ర నగరమై పోయింది. ఆయన అంకితభక్తుడు, నాగపూర్‌లోని కోటీశ్వరుడైప బూటీ నిర్మించిన 'సాయీ సమాధి మందిరం ఎక్కడ ఉన్నదీ అన్న ఆచూకీ దొరకనంతగా చుట్టూ అనేక భవనాలూ, ద్వారకామాయి మసీదు కూడా కలిసిపోయి, భక్తుల పెద్ద పెద్ద క్యూ వరుసలు,



కొండ గుహల్లా ఎక్కడకు వెడ్తున్నామో తెలియని కలియుగ వైకుంఠంగా మారిపోయింది. పెద్ద పెద్ద సత్రములు, నక్షత్రహోటళ్ళు, బస్సు, రైలుస్టేషన్లుతో, ప్రతీవారమూ గురు(వు)వారమే అన్నట్టు షిర్డీ మహా నగరమవడమే గాకుండా ఏ వీధి లోనూ, ఏ సందు ల్లోనూ నడవలేనంత జనసమర్ధం చూస్తూంటే – ఇది రెండవ తిరుమలయా – లేదా తిరుమ లను మించిన జనరద్దీ క్షేత్రమా తెలియడం లేదు.

నాకు **సద్గురు బషీర్ బాబా** బోధించిన '**శ్రీ వేంకట స్వరూప సద్గురునాధాయ నమః**' అంటూ ఎన్నో బాబా మహత్యాలను తెలిపారు. నాలోని సాయి భక్తికి బషీర్ బాబాయే కారణం.

## ఉత్తమ పత్రికా రచయిత అవార్డు అందుకుంటున్న
# రెంటాల జయదేవ్



ఇండియా టుడే పత్రికలో సహ కాపీ ఎడిటర్‌గాఉంటూ 'ఇండియా ఎస్టర్‌డే' సినిమా వార్తలను ప్రామాణిక సత్యాలతో ప్రభవింపచేస్తున్న నవ యువ పత్రికా రచయిత రెంటాల జయదేవ్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఉత్తమ పత్రికా రచయిత'గా నిర్ణయించడం ప్రశంసనీయం. పదునైన కలం, పసందైన పద జాలం, భావనలో పరువములతో భాషారుచ్య పరవడికి, వినూత్న వరవడి కూర్చిన యువ రచయిత వాగ్విభవకుడు కూడా కావడం చిరంజీవి జయదేవ్‌ను 'ప్రముఖాంధ్ర' అభినందిస్తూ, ఆశీర్వదిస్తూంది.

SRI RAJARAJESWARI JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
*The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation*

# బాబా మహిమలే మహిమలు


చాంద్‌పాటిల్ గుర్రము జాడ కనపడక ఊళ్ళు ఊళ్ళూ పొలాలూ అన్వేషిస్తూ తిరుగుతున్నాడు. అతని మోములో ఆవేదన తప్ప, ఏఁవీ లేదు, ఒంటరిగా కూర్చున్న ఫకీర్ కనపడ్డాడు. ఫకీర్ మోములో అనిర్వచనీయమైన తేజస్సు చూసాడు. చాంద్ పటేల్న్ ఫకీర్ చూచి – **"వెళ్ళు ఆ ప్రక్క తోటలోకి వెళ్ళి చూడు. నీ గుర్రము కనిపిస్తుందన్నారు."** ఆ స్థలాలన్నీ పటేల్ చూచినవే! బాబా మాటలపై గౌరవం ఉంచి, పటేల్ అచ్చోటికి మరల వెళ్ళి చూడగా, తన గుర్రం పచ్చిక మేస్తూ కనిపించింది. పటేలు ఆనందానికి అవధుల్లేవు. ఫకీర్‌ను తన గృహానికి తీసుకుని వెళ్ళాడు. తన యింట జరిగే పెళ్ళికి బాబాను షిర్డీ తీసుకుని వెళ్ళాడు. పెండ్లివారి



బండ్లు ఖండోబా ఆలయం దగ్గర దిగాయి. గుడి పూజారి మహల్సాపతి 'సాయీ' అని పిలవడంతో, అప్పట్నుంచీ 'సాయి! నామం, షిర్డీవాసం ప్రారంభ మైంది. ద్వారకమాయిలోని ధుని మంటల వేడిమికి, ఆ భస్మానికీ పాపములే కాదు, రోగములు కూడా నయమయ్యేవి. శ్రీరామచంద్రునిలా పశు పక్షాదు లన్నిటినీ బాబా ప్రేమించి జీవజాతులపై మమకారం చూపారు. ఒకసారి కుంభవృష్టిలా వర్షం కురుస్తూంటే షిర్డీ వాసులు భీతిల్లిపోగా బాబా బయటకు వచ్చి చేతిలోని చెన్నుకోలతో **'ఆగు ఆగు నీ ప్రతాపము నిలుపు'** అనగానే వర్షం ఆగిపోయింది. ప్లేగు వ్యాధి వచ్చి జనం అతలాకుతల మవుతూంటే తిరగలితో ధాన్య పిండిని త్రిప్పుతూ, ఆ పిండినా నాలుగుప్రక్కలా చల్లించి ప్లేగు వ్యాధి నుండి షిర్డీ ప్రజలను రక్షించారు. ద్వారకామాయి నిండా దీపాలు వెలిగించి ఉంచడం బాబాకు ఎంతో యిష్టం. ఒకరోజు వ్యాపారులు బాబాకు నూనె యివ్వమన్నారు. బాబా ద్వారకమాయికి వచ్చి నోటి నిండా జలం పట్టి ప్రమిదల్లో పోసి వెలిగించగానే దీపాలు మహోజ్వలంగా వెలిగాయి. వ్యాపారుల ముఖాలు వెలవెలపోయాయి.

భక్త భీమాజికి వచ్చిన క్షయరోగాన్ని ఊదీతో నయం చేసారు. అగ్నిహోత్రి శాస్త్రికి తన మహిమను తెలిపారు. శ్యామా పాము కాటుకు చలించి, 'ఫో ఫో' అంటూ పాము విషమును తొలగించి, ప్రాణం కాపాడారు. 'కాకాజీకి పాండురంగ విఠలునిగా, తన్ను ముస్లిముగా అనుమానించిన మేఘాకు శివశంకరునిగా, దర్శనమిచ్చారు, డాక్టరుకు శ్రీరామునిగా, నిమోకరుకు మారుతిగా, చిదంబరునికి సత్యదేవునిగా, నరసింహ స్వామిగా దర్శనమివ్వడమేగాకుండా – ఆయన ప్రయాగలోని త్రివేణీ సంగము వెళ్ళుటకు అనుమతించమని దాసగణూ కోరగా అంత దూరమెందుకు, ఇక్కడే త్రివేణీ జలం వస్తుంది. చూడమని, విష్ణు పాదముల్నుంచీ గంగ వచ్చినట్టుగా బాబా పాదాలనుంచీ మూడు నదుల జలమూ ప్రవహించగా దాసగణు పులకరించిపోయాడు. బాబాకు త్రికాలముల్లో జరిగే పూజా హారతులను దాసగణు రచించి పాడినవే! బాబా భక్తులైన దంపతులు పసిబిడ్డ కొలిమి మంటల్లో పడిపోయి, 'బాబా' అని ఆర్తితో అరిచితే – షిర్డీలో ఉన్న బాబా ఆశ్చర్యంగా రెండు చేతులనూ కొలిమిలో పెట్టి బిడ్డను ప్రమాదం నుంచీ రక్షించారు.

ఆపన్నులకూ, అనాధులకూ రక్షకుడూ, ఆపన్న హస్తమూనిచ్చే బాబా నా దృష్టిలో వేంకటేశ్వరుడే! భక్తి భావన కలిగి **సాయిరామ్ సాయిరామ్ అనో, జయ సాయి ఓం జయ జయ సాయి** అనో బాబాను స్మరించండి. హేమాద్రి పంత్ వ్రాసిన సాయిబాబా చరిత్రను చదవండి. వ్యాసుడు చెప్పగా వినాయకుడు మహాభారతం అక్షఱబద్ధం చేసినట్లు బాబా చెప్పిన విషయాలనే హేమాద్రిపంత్ వ్రాసాడు. ప్రతీ గురు వారం నుంచీ బుధవారం వఱకూ ఏడు రోజులూ సాయి చరిత్ర భక్తితో పారాయణం చేయండి. ప్రపంచం లోనే ప్రసిద్ధిగొన్న క్షేత్ర రాజములు తిరుమల, షిర్డీలే! తిరుమలలో వైకుంఠనాధుడూ షిర్డీలో సాయినాధ సద్గురుడు సకల విశ్వానికి ఆరాధనీయులు. అధిక సిరిసంపన్నులు. అందరూ షిర్డీ వెళ్ళలేరు. బాబాయే పిచ్చుక కాలికి దారం కట్టి లాగుకున్నట్టు – షిర్డీకి పిలిపించుకుంటాడు. సాయి సంకల్పించనిదే షిర్డీ వెళ్ళలేము. నమ్మండి, సాయిభక్తి భావనను మదిలో నిలుపుకోండి.



**అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక**
**రాజాధిరాజ యోగిరాజ పరబ్రహ్మా**
**సచ్చిదానంద మహరాజ్‌కీ జై.**

# ఆర్యవైశ్యుల్లోనే గాకుండా ఆంధ్ర వణిజ, వాణిజ్య వ్యాపారాల్లో హిమశిఖరాగ్ర స్థాయి కెదిగిన జి.ఎం.రావు



**యంగ్ ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (వైఎఫ్ఎల్ఒ) హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన ఒక సదస్సులో జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ జీఎంరావు పాల్గొన్నారు. తన వ్యాపార ప్రస్థాన విశేషాల్ని వైఎఫ్ఎల్ఒ సభ్యులతో ఆయన పంచుకున్నారు. ఈ సందర్భంగా జిఎంరావుకు మెమెంటో ఆయన ఛాయా చిత్రాన్ని జ్ఞాపికగా అందజేస్తున్న సభ్యులు.**

ఆర్యవైశ్యులు వ్యాపారంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారున్నారు. కానీ అచిర కాలంలో ఆకాశమే హద్దులుగా ఎదిగిన వారులేరు. స్వయంకృషితో, సత్యమార్గాన జాతీయాంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రమాలు (ఎయిర్‌పోర్ట్‌లు) నిర్మించే స్థాయికి ఎదిగినవారు అసలు లేరు. వ్యాపారంతో బాటు దానధర్మగుణంలో హిమశిఖరాగ్ర స్థాయికి ఎదిగినవారులేరు. గుజరాతీయులు, తమిళుల వలె విద్యారంగానికి పెద్ద యెత్తున విద్యార్థుల విజ్ఞానార్జనలో ఉపకారం ఎంతో స్థాయిలో చేస్తున్నవారు లేరు. పవనవిద్యుత్‌రంగంలో, రహదారుల నిర్మాణంలో, పలుపరిశ్రమల అభ్యున్నతికి దోహదం చేసినవారినెవరినీ ఏడు దశాబ్దాలుగా నేను జూచిన జాడలేదు. పేదతనాన్ని చిదిమేయాలని కుటుంబీకులతో కృషి చేస్తున్నవారు లేరు. ఎదిగిన కొద్దీ ఒదిగి, ఒద్దికగా మాట్లాడేవారులేరు. సదా చిరుమందహాసమే తక్క, చిరుబురులాడడం చూడలేదు. పలుసందర్భాలలో దగ్గరుండి చూచినవానిగా, ఎంతో ఆనందంతో కందిన హృదయాన్ని, స్పందించిన మనసు కలయికతో ఈ విషయం వ్రాస్తున్నాను. ఆయన సహధర్మచారిణి మ॥లు॥స॥వరలక్ష్మి, ఆయన కుమారుడు రాజా, ఆయన పరిశ్రమల్లోని కీలకస్థానాల్లో ఉన్న బి.నాగేశ్వర రావు వంటి వారు, ఆయన ఉద్యోగుల ఆప్యాయత, క్రమశిక్షణల్ను గ్రహించి వ్రాస్తున్నాను. ఆయన కుటుంబీకులు కీలకస్థానాల్లో ఉన్ననూ, ఎలా కంపెనీ వ్యవహారాలను నిర్వహించాలనెడి విషయంలో ఆయనొక రాజ్యాంగ విధానంలా నియమావళి రచింపచేయడం **GMR**లోనే చూసాను. అందుకే జి.ఎం.ఆర్. పరిశ్రమ నిత్య పౌర్ణమిలా విలసిల్లుతూంది. ధర్మ కార్యాలకోసం స్థాపించిన ఫౌండేషన్ ధార్మికకట్టుబాట్లను తు.చ తప్పకుండా వ్యవహరించడం, కంపెనీ నిర్వాహకునిగా తన పారితోషికము నుంచీ నిధులిస్తూన్న పెన్నిధి, గుణనిధి. జగద్గురు గీతాచార్యుని 'భగవద్గీత' మననం చేసుకుంటేనే చాలు అడ్మినిష్టేషను తెలుస్తుంది. ధార్మికత, కర్మానుష్ఠానం, ఆచార యోగ్యమైన విధానం తెలుస్తుంది. అలాటి కర్మాచరణపరుడు గ్రంధి మల్లిఖార్జునరావుకు శుభాశీస్సులు.

# పితృదేవుని స్ఫూర్తి కల నిరంతర సేవాపరాయణుల క్షేత్రం క్షీరారామం

## డా॥ ఆచంట రామారావు, బి.వి. రాధారమణగుప్త జనోపకార సేవలు!

సేవాధనుడైన డా॥ ఆచంట పెద గోపాలం అడుగు జాడల్లో తనయుడు డా॥ రామారావు పాలకొల్లులో వైద్యవృత్తిని కొన సాగిస్తూ, పేదల పట్ల ఔదార్యంతో వ్యవహరిస్తూ , 1970లో లయన్స్‌క్లబ్ ప్రారంభించిన నాటి నుండి 42 ఏళ్ల సమగ్ర సేవా కార్యకలాపాల్లో పాలుపంచుకుని 2012 జూన్ 15 న జరిగిన డాక్టర్ సెలబ్రేషన్స్‌లో సత్కారం పొందారు. పాలకొల్లు లయన్స్ క్లబ్ స్వంత భవనాన్ని. కమ్యూనిటీ ఎ.సి.హాలును, పట్టణ మధ్యలో ఆహ్లాదకరమైన క్షీరారామపుర రామగుండం చెరువు (పూడ్చిన) రిక్లమేషన్‌లో 1000చ.గ.స్థావరం ఏర్పర్చుకుని బీద, ధనికి వర్గాలకి పలు కార్యక్రమాలకీ అనువుగా చేసారు.

**రాధారమణ్ 1986లో 3 వేల గజాల స్థల వితరణతో 1990లో ఏర్పడిన లయిన్సు నేత్రాలయంలో ఇప్పటికి 23 ఏళ్లలో 2 లక్షల ఉచిత ఆపరేషన్‌లు జరిగాయ్.**





రాధారమణ్, డా॥ ఆచంట రామారావు ప్రభృతులు

బస్‌స్టాండ్ కూడలికి చేరువలోని అందుబాటుగా వున్న 'రాజీవ్‌నగర్'లో దాతలైన రాజవల్లి రాధారమణ్ దంపతుల స్థల వితరణతో వారి పేరు మీదనే, నేడు దేశంలోనే నెంబర్ 1 గా గుర్తింపు పొందిన నాలుగు అంతస్థుల నేత్రాలయం నిర్మింపబడి 23 ఏళ్లలో 2 లక్షల ఉచిత కేటరాక్ట్ ఆపరేషన్స్ చేసి, కంటి వ్యాధుల నివారణకు లయన్స్ ఇంటర్నేషనల్, **తానా** తదితర సంస్థల ఆర్థిక సహాయాన్ని అందుకుంటూ ఎంతో కీర్తిగాంచింది. ఇందువలన రాజీవ్ 50వజయంతినాడు ఢిల్లీ ఆహ్వానించి, దాతల సామాజిక దృష్టికి గుర్తింపుగా 'రాజీవ్‌గాంధీనేషనల్ యూనిటీ అవార్డు 1994లోప్రదానం చేసిన అప్పటి లోక్‌సభ స్పీకర్ శివరాజ్ పాటిల్ ప్రశంసించిన ఘనత ప.గో.జిల్లాలో బొండాడ రాధారమణ్ ఒక్కరిదే. ఈయన నా బాల్యమిత్రుడు. సాహితీవతంసుడు. సకల జన శ్రేయఃకామి.

# 'మద్దూరి' జ్ఞాపకాన్ని చేసిన 'మద్వేమూరి' బలరాముడు!

## - నంద బలరాముని హలంకన్నా 'స్వాతి' బలరాముని కలం పదునైనది! -


చెరిగిపోని ఆ నవ్వు స్వాతి బలరామ్ చిరునామా

తనకు తానుగా 'హలం' పట్టాడంటే తలలకు తలలు తెగిపోవాలిసిందే! అజ్ఞాన తలలు సుమండీ! అలాటి బలరామునిలా వేమూరి బలరాముడై కలం పట్టి పుట్టాడు. లక్షలాది పాఠకుల హృదయాలయందు పత్రికల రారాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు.

భారతదేశంలోని భాషా వారపత్రికలలో 'అ(క్షర)' కారమకారంగల ఆది అజంతా భాష తెలుగు. ఏ భాషకూ ఇంతటి లక్షణ మాధుర్యం లేదు. సామవేద సుధాసారం. 'సరిగమపదనిస' లతో సంగీత సామ్రాజ్యాన్ని ఏలినట్టే – 'అ' నుంచీ అం అః వరకూ గల అక్షరాలన్నీ ప్రోదిచేసి, ఒక్కొక్క అక్షరానికి చేరిస్తే పదమై కూర్చుంటుంది. పలుకు జిలుకులు లేని భాష. శబ్దాన్ని బట్టి అక్షణాలు, ఆంగ్లఅక్షర పదాల్లో ఉన్నట్లు పలుకని నిశ్శబ్ద (సైలెంటు) అక్షణా పదాలు లేవు. అక్షర వర్ణం (స్పెల్లింగ్)లో ఒకే శబ్దం గల Son, Sun – రెండూ సన్స్‌ల్లో అర్థాలు లేవు. అవగాహనం లేకపోతే అనర్థాలకు దారితీస్తుంది. ఎల్.ఐ.వి.ఇ LIVE లివ్వు. దీన్ని దృశ్యీకరణసాంకేతికుడు ఇది ఎల్.ఐ.వి.ని 'లైవ్' అంటాడు. ఇలాటి గమకాలు కల 'సాధు' భాషను 'స్వాతి' పత్రికలో చమక్‌లతో నింపి, అందరి ఆహ్లాదకర ఆనందవారపత్రికగా, సీతాకోకచిలుక రెక్కల్లా, సరళ విమల, సకల, అఖిల, అమల 'సాహిత్య' ఝలక్‌లను చేర్చి మా(న) సోల్లిత మాసపత్రికగా మరో 'స్వాతి' ని, ఆనందపారావార 'స్వాతి' సపరివార పత్రిక, తీసుకుని రావడం సవ్యసాచిగ వేమూరి బలరాముడికే సాధ్యమైంది.

**ద్వారకా బలరాముని హలం వంటి బలం వేమూరి బలరాముని కలం బలం.** చెండుకొనే అక్షణాలు ఉండవు, చెంగున ఎగురవేసే పూలబంతుల రాశులుంటాయ్. అతని ఆత్మశక్తీ, అదృశ్య శక్తీ, నిత్యమూ స్మరణ దర్శనీయుడు అనిలుడు. అనిలుడు ఆత్మభవుడని నేను ఎప్పుడో అన్నాను. బలరాముని హలరాముడు గానీ, కలలధాముడుగానీ, ఇలవేలుపు గానీ అనిలుడే! 'స్వాతి' ఖ్యాతి గుప్పెట్లో గుప్‌మని గుభాళించడాని కారణమిదే!

బలరాముని స్వయంకృషి గొప్పది. బుద్ధి సూక్ష్మత గొప్పది. 'స్వాతి' వారపత్రిక అతని మానసపత్రిక. వారవారమూ పట్టు పరికిణీలు తొడిగి, పట్టుగౌనులు వేసినట్టు, ఆధునిక, ఐతిహాసిక, పౌరాణిక, ఆదిభౌతిక, శృంగార సింగారాంశములతో తీర్చిదిద్దడం అతనికొక్కనికే సాధ్యమైంది. నిరంతర కృషీవలుడు. అతడి ఒక్కడి రెక్కల కష్టమే ఐశ్వర్యమై, ఐరావతమునధిష్టించిన పాత్రికేంద్రుణ్ణి చేసింది.

మద్దూరి అన్నపూర్ణయ్యపేరిట పురస్కారానికి స్వాతీ బలరామ్‌ను ఎన్నుకోవడం, స్వయంసమర్థునికిచ్చిన గౌరవం.

మద్దూరి అన్నపూర్ణయ్యగారిని విద్యార్థిదశలో ఎరిగి ఉన్నందున, ఆయన కలం ఎంత పదునుకలదో, ఆయన ఎంతటి వక్తో, చిత్తశుద్ధి కలవాడో, దేశభక్తుడో, ఎవరితోనూ పోల్చదగని ప్రతిభావంతుడో, ఆయన పత్రికావ్యాసాలే చెబుతాయి. ముందుగా ఆయన్ను గుర్తించి, ఆయన పేరిట కల్పించిన అవార్డును మరొక స్వయంప్రతిభాశాలి వేమూరి బలరామునికివ్వడాన్ని ప్రశంసిస్తున్నాం. బలరామ్‌ని ఆశీర్వదిస్తున్నాం.

# సమాజ సహజత్వాన్ని కళ్ళకు గట్టినట్టు వివరించే రవి పులికంటి కృష్ణారెడ్డి!

రాయలసీమలో పుట్టాడు, రాయలసీమలో పెరిగాడు. రాయలసీమ సస్యశ్యామల కోమలంగా పెరగనందుకెంతో ఆవేదన చెందాడు. తన ఆవేదనంతా కలంతో చూపాడు, కదం తొక్కాడు. 'కంటి నలుసుర పులికంటి మాట' అనే మకుటంతో 'ఆటవెలదుల తోట' అనే శతకంలో మనిషి ఎదుర్కో వలసిన కష్టాలను హృదయాలకు హత్తుకొనేలా చెప్పిన 'పులి' వంటి కవి ఎవరయ్యా అంటే పులికంటి కృష్ణారెడ్డి యనే పేరు తప్పక చెప్పి తీరాలి. చిత్తూరు భాషకు పెద్ద పీట వేసి 'పండిత గౌరవం' పొందాడు.



**'అసలీ రాయలసీమలో పుట్నోళ్ళే కర్మ చేసుకుని పుట్నోళ్లేమో! చేసేదానికి సెగితుండాది. దున్నుకుంటే వానికి జొనెడో, బెత్తెడో కయ్యిలుండాయి. అయితే నీళ్ళేడదుండాయి'** అంటూ చిత్తూరు భాషా ఏసలో, రాయలసీమ వాస్తవిక పరిస్థితులపై బుర్రను, మనసును తాకే ఇలాటి ఎన్నో సమస్యలను 'నాలుగ్గాళ్ళ మండపం' గ్రంథంలో అక్షఱ తూనీరాలకు గంధం సంధించాడాయన. ఒకరకంగా చూస్తే తెలంగాణా ప్రజాకవి కాళోజ నారాయణరావు గుర్తుకువస్తారు.

అయితే పులికంటి ఒక కవిమాత్రమే కాదు. వక్త, కథకుడు, రంగస్థల నటుడు. సాహిత్యం మనిషికి ఒక కళగా అబ్బి, కలం పుట్టి, కదం త్రొక్కిన వాళ్ళెక్కువ ఉన్నప్పటికినీ, పులికంటి కృష్ణారెడ్డి ఆ జాబితాలో ప్రధాన వ్యక్తిగా కనిపిస్తారు. సాహిత్యం మనిషిని మేలుకొల్పాలి. నిద్రావస్థలో ఉండే మనిషిని కూడా జాగ్రదావస్థకు తీసుకొని రావాలి. ఆయన కర్షకులనుద్దేశిస్తూ, కళాకారుల నుద్దేశిస్తూ, అమ్మాయిలను కూడా ఉద్దేశిస్తూ 'అమ్మిపదాల్ను' తీయని మిఠాయిలుగా వ్రాసారు. ('అమ్మి' అంటే సీమ భాషలో అమ్మాయి) ఆయన రచనలెక్కువగా సీమ మాండలికాలతో ఉండేవి.

ఆయన కథల్లో 'గూడుకోసం గువ్వలు', 'పులికంటి కథలు', 'పులికంటి దళిత కథలు', 'పులికంటి కథావాహిని' – ఇలా 200 కథలు, 60 వచన కవితలు, దృశ్యనాటికలు, శ్రావ్యనాటికలు, బుర్రకథలు, సంగీత రూపకాలు, లలితగేయాలు వ్రాసారు. వీటికి పూర్తి భిన్నమై, ఛిద్రమైపోతున్న జానపదగేయాలులో కూడా కలం మోపారు.

ఇప్పుడున్న హైస్పీడు యుగానికి హైబ్రీడు మొలకల్లా ఆయన కవిత్వం కదం త్రొక్కింది. సాహిత్యంలోని అన్ని శాఖల్లోనూ పులి–కంటిని చూపించారు. తాను ప్రవేశించిన ప్రతీ రంగంలోనూ తనకంటూ ఒక ప్రత్యేకతను కల్పించుకున్నారు. 1931 సంగము జులై 30న చిత్తూరు జిల్లాల్లో జన్మించిన పులికంటి కృష్ణారెడ్డి సమాజ సహజత్వాన్నే ఇతివృత్తాలుగా చేసుకుని, ప్రజల నాలుకలపై పులికంటి కవిత్వాన్ని పల్లవింపచేసి, 2007 సంగము నవంబర్ 19న అశేష సంఖ్యలోగల తన అభిమానులకు 'సెలవు' చెప్పి అందని తీరాలకు వెళ్ళిపోయారు.

# శాంతము లేక సౌఖ్యము లేదు!!

అరిషడ్వర్గంలో ద్వితీయ స్థానం క్రోధమే. అయినా పరిణామంలో, జీవితాన్ని నాశనం చేయడంలో, సమాజాన్ని భ్రష్టుపట్టించడంలో కానీ క్రోధాన్నీ జయించడం చాలా కష్టం. తపస్సంపన్నులైన ఎందరో మహాఋషులు కూడా కోపం విషయంలో నిగ్రహశక్తిని కోల్పోయి శపించడం మనకు తెలిసిన విషయమే. క్షణికమైన ఆవేశంతో కూడిన కోపం ఎదుటి వారికే కాక తమకు కూడా ఎంతో నష్టం కలిగిస్తుంది. అందుకే తన కోపమే తనకు శత్రువన్నారు. కోపము ఉన్న చోట వైరం, శాంతమున్న చోట ప్రేమ ఉంటాయి. కోపం వల్ల ఏ ఏ నష్టాలు కలుగుతాయో శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత రెండవ అధ్యాయంలో విశదీకరించారు.

1. **ధ్యాయతో విషయాన్ పుంసః సఙ్గ స్తేషూపజాయతే।**
**సఙ్గా త్సంజాయతే కామః కామ్యాత్క్రోధో౽భిజా యతే॥ (2-62)**
2. **క్రోధాద్భవతి సమ్మోహః సమ్మోహాత్స్మరితి విభ్రమః।**
**స్మృతి భ్రంశాత్ బుద్ధినాశః బుద్ధి నా శాత్ప్రణశ్యతి॥ (2-63)**

- విషయచింతన ఎంతటి అనర్థమునకు దారితీయునో ఈ రెండో శ్లోకములందును విశదీకరింబడినది. విషయ చింతన విషయసంగ మేర్పడును. దానిచే కామము, కామముచే క్రోధము, క్రోధముచే సమ్మోహము, సమ్మోహముచే విస్మృతి, విస్మృతిచే బుద్ధి నాశము, బుద్ధి నాశముచే అధోగతి ప్రాప్తి క్రమముగ సంభవించుచున్నది. కోపం అగ్నివలె క్రమక్రమంగా వృద్ధియై ఏ విధంగా సర్వాన్ని నాశనం చేస్తుందో ఆ పరిణామ క్రమాన్ని చక్కగా విశ్లేషింపబడింది.


"కామము" అనునది హృదయమున ప్రవేశించిన వెంటనే క్రోధమును గూడా రంగస్థలమునకు ఈడ్చును. ఈ కామక్రోధము లిరువురును పరమమిత్రులు. ఒకరిని విడిచిన మఱొకరు ఉండజాలనంతటి సన్నిహితత్త్వము వీరియందు కలదు. కోరిక గలిగినపుడు దానిని అనుభవించుటలో అడ్డుపెట్టిన వారిపై క్రోధము జనించును. క్రోధము కల్లువంటిది. అది కలిగినప్పుడు మనుజుడు ఒడలు మఱచి పోవును. కండ్లు ఎఱ్ఱబడును. చిత్తము వికలత్వము పొందును. యుక్తాయుక్తములను మఱచును. ఆవేశపూరితుడై దయ్యము పట్టిన చందమున ప్రవర్తించును. కాబట్టి క్రోధము వలన సమ్మోహము జనించును. అట్టి సమ్మోహముచే జ్ఞాపకశక్తి (స్మృతి) నశించును. దానిచే బుద్ధి చెడును. బుద్ధి చెడగానే మనుషుడు మహాపతనము నొంది పోవును. మనస్సును విషయములను గూర్చి, చింతింపనీయక కడుజాగరూకుడై యుండవలెనని భగవంతుడు ఇచ్చట హెచ్చరిక చేయుచున్నాడు.

ఈ కోపం వల్లనే ఎందరో మనుషులు ఎంతో విలువైన తమ జీవితాల్ని మట్టి పాలు చేసుకుంటున్నారు. ఎన్నో కుటుంబాలు సుఖశాంతులకు దూరమవుతున్నారు. కోపం వల్ల కొందరిలో హత్యాప్రవృత్తి కూడా ఏర్పడుతుంది. దీని పర్యవసానం ప్రాణనష్టం. ఇన్నిటికీ కారణం ధార్మిక చింతన, ఆధ్యాత్మిక జ్ఞానం, ఉత్తమ మానవీయ మూల్యాలు, మహనీయుల సూక్తులు తెలుసుకోకపోవడమే! కొందరు తెలుసుకున్నా, ఇతరులకు చెప్పడానికే తప్ప, కొంత ఆచరణలో సాధ్యం చేయలేక పోతున్నారు. మనో నిగ్రహం లేకపోవడమే ఇంతటికీ కారణం. దేనికైనా ఒక స్థిరమైన నిర్ణయము, పట్టుదల కావాలి. కోపం విషయంలో ఎంత ఆవేశమూ పట్టుదల తెచ్చుకుంటామో, అంతే ఆవేశమూ, పట్టుదల కోపాన్ని నిగ్రహించడంలో సాధించినపుడు నరుడు నారాయణుడౌతాడు. ఉత్తమ మానవుడుగా రాణిస్తాడు. దుర్గుణాలపైన కోపం, వాటిని వదిలించుకోవాలనే పట్టుదల, అందుకు తగిన నిరంతర పరిశ్రమ చేయడంలో చాలామంది విఫలమౌతున్నందుననే స్వజీవిత పరజీవిత హత్యాప్రవృత్తులు సమాజంలో విశేషంగా కనిపిస్తున్నాయి. కనుక పెద్దలు పిల్లలకు బాల్యం నుండే వాత్సల్యం, కరుణ, శాంతం వంటి సద్గుణాలు అలవడే విధంగా శ్రద్ధ తీసుకోవాలి.

కోపం వచ్చినప్పుడు కాసేపు మౌనంగా ఉంటే, అదే దానికి శిక్ష! ఆతర్వాత కోపం క్రమంగా తగ్గిపోతుంది లేదా ఏదేని మంచి గ్రంధ పఠనం చేయడం లేదా భగవన్నామాన్ని స్మరించడం ఏదైనా దేవాలయానికి వెళ్ళి దేవుణ్ణి దర్శించి కాసేపు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసిమెలసి తిరగడం, ఇలాంటి చర్యల వల్ల కోపాన్ని దూరం చేయడానికి, చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇలాంటివి లేకపోతే కోపం, ప్రతీకారంగా మారి, తనకో ఎదిటివారికో నష్టం కలిగిస్తుంది. కాబట్టి మానవులు దైవశక్తి పరాయణులు, ధార్మికమనస్కులు. ఆధ్యాత్మిక చింతితులు అయినపుడు కామ క్రోధాది గుణాలు క్రమంగా బలహీనమై దూరమౌతాయి. దయ శాంతి ఇత్యాది గుణాలు క్రమంగా దగ్గరవుతాయి. కనుక కోపం శిక్షకూ శాంతి రక్షకూ నిలయాలు. భగవంతుడు శాంతి ప్రియుడు. శాంతగుణం కలిగిన శాంత స్వభావులైన భక్తులే భగవంతుని కృపకు చేరువకాగలరు. భక్తులు కోపాన్ని వదులుకొని భగవత్కృపకు పాత్రులు కాగలరు. **ఓం శాంతిః శాంతిః శాంతిః - కె.మల్లికార్జున**, బళ్లారి

**మలిసంధ్య బూతమా అంధకారం వీడవే!**

తొలి సంధ్య సాయుగాలు పల్లకిలో
వసంత యామినీ వెన్నెలలు విరిసాయి!
మలిసంధ్య చీకట్లు ముసురుకున్నప్పుడు
శిరస్సులు రాలిన శైత్యం చేరుకున్నాయి!
నవ నవోన్మేష కళ బందావైనన ఘుమో
మస్తిష్కము మసిబారిన హారేయున్నది!
మళ్ళీ మళ్ళీ వసంతం పునరాగమిస్తుందా?
మసిబారిన మలిసంధ్య మసకబారుతూనే ఉంటుందా?
సునామీలు అనామికతో సమ్మిళిత సమర్థ
యుద్ధోన్మాదయుయ్యాలకి ఆశాక కానీయక
అందరికీ అందరితో ఆయుయుయ్యాల్ని రూపుమాపి
అనంతమైన అఖండ భారతాన్ని ఆవిష్కరించండి!
మీ చేతులు చేతనున్నవి, మీ చేతులతో
చేతనా చైతన్యంతో చైతన్యవంతము కూర్చండి!
మనుషుల అవయవాలు ఒకటిగా ఉన్నప్పుడు
మనుషులంతా ఒకటిగా ఉండరేం-
మందలో పశువులు ఎన్నెనోగున్నా మంద కలిసిపోతున్నప్పుడు
మనుషులెందుకు కలవరేం! మనసులెందుకు కలుపుకోరేం!
తొలిసంధ్య సాయంగా చెప్పనే-
మలి సంధ్య బూతమా అంధకారమువీడవే - గోపాల

Beautiful City - Beautiful Hotel

DO NOT MISS
Foreverar your Serivice in the Heart of Visakhaparnam
HOTEL Daspalla
Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

# చెన్నయ్ సంగీత సుగుణాల మేటి
# సు(గుణ)శీలా! సుశ్రావ్య స్వరశీలా!



ఉత్తరాది లతామంగేష్కర్‌కు ధీటురాలైన గానశీల ఎవరంటే పి.సుశీల యనేచెప్పాలి. 75వ సం॥ములో కూడా ఆవిడ గాత్రపటుత్వం తగ్గలేదు, శరీర సౌందర్యమూ తగ్గలేదు. మోములో ఆనందమూ తగ్గలేదు. ఆమె స్వరం అందం, ఆమె శరీరం అందం.

మరో చందమైన అందమేమంటే ఆమె సుశీల ఛారిటబుల్ ట్రస్టును ప్రారంభించింది. గతంలో ప్రఖ్యాత గాయని జానకి, ప్రసిద్ధ గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యానికి, ప్రఖ్యాత గాయకుడు జేసుదాస్‌కు అసంఖ్యాక అభిమానుల సమక్షాన తన పేరిట అవార్డును ప్రదానం చేసిన ఘనాపాటి. ఉత్తిత్తి అవార్డులు కావు, ధన కనక యుక్త ఘనా అవార్డులు.

విశేషమేఁవిటంటే – సుశీల ఒక్క అవార్డు ప్రదానం చేస్తే, 100 అవార్డులను ఆమె అందుకుంటున్నది. ఇహ సువర్ణ కంకణ పురస్కారాలకు కొదువే లేదు. ఆమె ఇల్లూ, ఒళ్లూ అన్నీ సువర్ణ శారదానుగ్రహ పురస్కారాలే! ఇప్పుడు పాడమన్నా సుశ్రావ్యంగా పాడగల ధీశాలి. అయితే అమ్మా! నీ ట్రస్టు తరుఫున మంచి పనులు చేస్తూ 'తెలుగుకు' ఓ కొండంత వెలుగు కావాలమ్మా పద్మభూషిత సు(గుణ) శీలా! ఘంటసాల, సుశీల, పి.బి. శ్రీనివాస్ నేపథ్యగానం చేసే కాలంలో పారితోషికాలు పెద్దగా లేవు. ప్రస్తుత నేపథ్య గాయకులు వేలకొలదీ రూపాయలు పారితోషికం తీసుకుంటున్నారు. వారు ఆర్జితంలో కొంతభాగం పేద, వృద్ధ కళాకారులకు రొఖ్ఖ రూపకంగా సహాయం చేసిన ఎంతో బాగుంటుంది. సుశీలకు కలిగిన ఈ సంకల్పం మిగతా నేపథ్య గాయకులు కూడా ఆచరణలో పెడితే ఎంతో బాగుంటుంది. మంచి కార్యం చేస్తున్న సుశీలను దీర్ఘాయుష్మాన్ అంటూ ఆశీర్వదిస్తున్నాం.

ఉత్తరాదిని తన గాన సౌరభంతో ఊగించి తూగించిన లతామంగేష్కర్, ఆశాభాంస్లే, గీతా దత్‌ల గీతను కూడా చెరిపేసిన మన తెలుగువారి సంగీత సరస్వతి పి.సుశీల, ఎన్ని వేల పాటలు పాడిందో, ఎన్ని భాషల్లో పాడిందో!

తమిళ కళాకారులను తక్క యిష్టపడిన కరుణానిధి, ఎం.జి. రామచంద్రన్, ప్రస్తుత ముఖ్యమంత్రిణి జయలలిత లెంతో గౌరవించారు. కరుణానిధి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తమిళనాడు కోటాలో పద్మవిభూషణ్ ప్రదానం చేసి ఎవరికీ దక్కని గౌరవం దక్కింపచేసారు.

సుశీలను శ్రీ స.తి.తో పోల్చవచ్చు. ఆమె 'శ్రీ' లక్ష్మీకళ, 'స' సరస్వతీ స్వర భూషణం, 'తి' పార్వతి లోకపావనిత ఆమెవద్దనున్నాయ్. ఆమె ఎదుగుదలలోని ఒదుగుదలను చూసి నేను నిర్మించిన 'ట్రయన్ డెకాయిట్'లోని అన్ని పాటలు పాడించాను. ధ్వనిముద్రణా సమయంలో ఆమె ఆహ్లాద స్వరాన్ని జూచి ఎంతో పులకరించిపోయాను.

సంగీతానికి ఎల్లలు లేవని, ఒక్కొక్క పాట ఒక్కొక్కరి హృదయంలో దాక్కుంటుందని, పాటకు హద్దులుండవని గానకోకిల, పద్మభూషణ్ పి.సుశీల ఓ సమావేశంలో తెలిపారు. తాను పుట్టిన విజయనగరంలో మహాత్మాగాంధీని చూశానని, ఇందిరాగాంధీ సభలో ప్రార్థనా గీతాన్ని పాడానని, ఇక్కడ కరుణానిధి, జయలలిత సభలలో ఎన్నో పాటలు పాడానని తెలిపారు. ఏ పనైనా మనస్సు లగ్నం చేసి అందు లీనం కావాలనీ అన్నారు. అందరికీ సంతోషం కలిగించేది పాటని, అటువంటి గాత్రం ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు. సంగీతానికి భాషాభేదం లేదు. 'స్వర్గసీమ' చిత్రంలోని 'ఓహో పావురమా' పాటను అన్ని భాషలవారూ పాడుకున్నారు. 'లవకుశ' సినిమాలోని పాటలను ఎన్నటికీ ఎవరమూ మరువలేము.

ఆమెకు పారితోషికాల స్వీకరణా కరతలామలకం, పారితోషికాల ప్రదానం కరతా మలకం. ఏ పని చేసినా మనఃస్ఫూర్తిగా చేస్తుంది. అతి లోక గాత్రసుందరి ఎవరయ్యా – అంటే పి.సుశీల. 75 సంవత్సరాలు వచ్చిననూ ఆమె బుగ్గలనిగ్గు నిగారిస్తూనే ఉంది. మనసు నవనీతం లాంటిది. ఏదో చేయాలన్న సంకల్పం బలంగా ఉంది. కృష్ణమయ్య కీర్తనలను తన గళ స్వరాగంలో సంధించే ప్రయత్నంలో ఉన్నది. "అమ్మా! నీవిలా 120 ఏండ్లు స్వరాల రాణి, సురరాణిలూ వర్థిల్లాలమ్మా! ఎందరు చెన్నపట్నం విడిచివెళ్ళినా, నీవు వెళ్ళకపోవడం మద్రాసు వాసులు చేసుకున్న పుణ్యం. నీకు శిఖపించం అలంకరిస్తే కృష్ణునిలా ఉంటావు. కృష్ణుడు జీవించినట్టు నిండు నూట ఇరవై ఏళ్ళు జీవించాలమ్మా సుశీలమ్మా! జీవిస్తావ్. తప్పదు.

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి

SOUTHERN TRAVELS
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator"
2 Times in a row securing 1st Position in India from the
Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతితెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, Business Centre, విజయవాడ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Domestic Airport

# పత్రికలు, పుట్టు పూర్వోత్తరాలు - వర్తమానము!

సమాజంలోనూ, ప్రపంచంలోనూ, ప్రతి నిత్యం జరిగే సంఘటనల సమాహారమే పత్రికారచన. ఇంగ్లీషులో వార్తా పత్రికను న్యూస్‌పేపర్ అనటం పరిపాటి. 'NEWS' అనగా నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటే ఉత్తరం, తూర్పు, పడమర, దక్షిణ దిశల సమాచారాలను తెలియజేసేది. తెలుగులో దీనినే 'వార్తాపత్రిక' లేక సమాచారపత్రిక అంటారు. 'జేమ్స్ ఎల్లిస్' అనే మేధావి "వార్తాపత్రికలు సమాజ ప్రతిబింబాలని పేర్కొన్నాడు.

ఫోరెస్ గ్రౌలి అనే పండితుడు పత్రికా రచనను గూర్చి ఈ విధంగా నిర్వచించారు– "ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ప్రభుత్వం, న్యాయస్థానాలతో పాటు పత్రికలు నాల్గొ ఎస్టేట్ లాగా పరిగణింపబడుతున్నాయి. అవి స్వాతంత్ర్య పరిరక్షణకు సాధనాలు. పదునైన ఖడ్గాలు. అంతేగాదు సముజ్వల కిరణాలు.

జేమ్స్ గారీల్డ్ పత్రికా రచనను అణచివేతకు, అజ్ఞానానికి, వ్యతిరేకంగా పోరాడడానికి మానవుడు చేపట్టిన అతిశక్తివంతమైన ఆయుధంగా పేర్కొన్నారు.

నెపోలియన్ వేయి తుపాకులకంటే నాలుగు పత్రికలు ఎక్కువగా భయభ్రాంతులను చేయగల్గుతాయని చెప్పాడు. తెలుగు పత్రికా రంగంలో విశిష్ట స్థానాన్ని సముపార్జించుకున్న నార్ల వెంకటేశ్వరరావు గారు పత్రికా రచనను గురించి– "ప్రజల పక్షాన వారిని సరైన దారిలో నడిపించడం పత్రికల ప్రథమ కర్తవ్యమని, ప్రజల పక్షాన నిలబడని పత్రికలు ఉన్నా, లేకున్నా ఒకటేనని అభిప్రాయపడ్డారు. అంతేగాదు ఒక వార్తా పత్రిక 10 వేల మంది మిత్రులతో సమానం. పత్రికలు లేకుంటే ప్రజలకు రక్షణ ఎక్కడుంటుంది? నిజంగా పత్రిక నియంత పక్కలో బల్లెం లాంటిది. పత్రికలే ప్రజలకు ఆధారాలు. పత్రికలే లేకుంటే ప్రభుత్వం వక్రమార్గంలో నడుస్తుంది" అని నార్ల పేర్కొన్నారు.

వార్తాపత్రికల పుట్టుక ప్రపంచంలో ప్రప్రథమంగా ఏ దేశం, ఏ భాషలో జరిగిందని మనం ఇదమిద్దంగా చెప్పలేం. కానీ మనకు లభించిన సమాచారం ప్రకారం ప్రథమ వార్తాపత్రిక "న్యూజేటుంగ్" పేర జర్మనీలో 1502లో వెలువడింది. 1566లో ఇటలీ దేశంలోని వెనిస్ నగరం నుండి ఇటాలియన్ భాషలో ఒక వార్తాపత్రిక వెలువడింది. ఆ తర్వాత 1656లో హాలెండ్ నుండి "కౌరాంట్" అనే పేర డచ్ భాషలో వెలువడింది. ఇంగ్లీషులో ప్రథమ వార్తా పత్రిక "గెజట్" అనే పేర 1665లో లండన్ నుండి ప్రచురించబడింది. అమెరికాలో మొదటి వార్తాపత్రిక 1690లో బోస్టన్ నుండి వెలువడింది. అలానే ప్రథమ దినపత్రిక ఇంగ్లీషులో "డైలీకరెంట్" అనేపేర 1702లో ప్రారంభింపబడింది.

భారతదేశంలో మొదటిసారిగా 1780 జనవరి 20వ తేదీనాడు కలకత్తా నుండి ఇంగ్లీషులో "బెంగాల్ గెజెట్" పేర వార్తాపత్రికగా ప్రచురింపబడినది. భారతీయ భాషలలో విలియమ్ కార్లే అనే ఆయన "సమాచార దర్పణ్" పేర ఒక వారపత్రికను ప్రారంభించారు. హిందీలో మొదటి పత్రిక 1826లో కలకత్తా నుండి "ఉదంత మార్తాండ్" వెలువడింది. కానీ ఒక విశేషమేమిటంటే అంతకు పూర్వమే అనగా 1922లోనే గుజరాతీ భాషలో "బాంబేసమాచార్" అనే పేర పత్రిక ప్రారంభింపబడి నేటికి అవిచ్ఛిన్నంగా ప్రచురింపబడుతోంది. రాజారాం మోహన్‌రాయ్ బెంగాలీ భాషలో 1821లోనే ఒక పత్రిక స్థాపించి దానితో పాటు ఉర్దూ, పర్షియన్, ఇంగ్లీషు భాషలలో కూడా పత్రికలను స్థాపించి "భాషా పత్రికా రచనా పితామహుడు" గా ప్రఖ్యాతిగాంచారు.

తెలుగుపత్రికారంగం– తెలుగులో బొంబాయి నుండి వారపత్రికగా వెలువడిన ఆంధ్రపత్రిక మద్రాసు కేంద్రంగా దినపత్రికగా రూపొంది మద్రాసును పత్రికా రంగ కేంద్రంగా ఒక చరిత్రను సృష్టించగలిగింది. 1835లో "సత్యదూత" అను పేర బళ్లారి క్రైస్తవ మిషనరీ వారి అధ్వర్యంలో మద్రాసు నుండి ఒక తెలుగు మాస పత్రిక వెలువడింది. ఆ తర్వాత 1842లో పువ్వాడ వెంకటరావు సంపాదకత్వంలో "వర్తమాన తరంగిణి" వెలువడి 8 సంవత్సరాల కాలగర్భంలో కలసిపోయింది. ఆ తర్వాత 1848లో "హితవాది" దినవర్తమాని 1962లో "సుజనరంజని" పత్రికలు వెలువడినా అవి తమ ఉనికిని నిలువరించలేక పోయాయి. దాదాపు అదేకాలంలో నెక్కొండ వెంకటరత్నం పంతులుగారి సంపాదకత్వంలో "ఆంధ్రభాషా సంజీవిని" పత్రిక వెలువడి తెలుగుభాషా వికాసానికి ఎంతగానో దోహదపడింది.

తెలుగు పత్రికారంగంలో శ్రీ కందుకూరి వీరేశలింగం ప్రవేశం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. అంతకు పూర్వం ఆయన స్థాపించిన "వివేకవర్ధిని" ని మాసపత్రికగా క్రమంగా అది వారపత్రికగా మారి సాంఘిక దురాచార నిర్మూలనకు ఎంతగానో పాటుబడింది. పంతులు గారు రాజారామ్‌మోహనరాయ్ స్థాపించిన బ్రహ్మ సమాజపు సిద్ధాంతాలకు ప్రభావితులై సంఘంలోగల మూఢాచారాలకు వ్యతిరేకంగా రచనలు చేసి ప్రజలలో చైతన్యం కలిగించేందుకు పత్రికలు పుస్తకాల ద్వారా కృషిచేశారు. అలాగే స్త్రీలలో విద్యావాప్తికి 1883లో "సీతహితభోదిని" పేర ఒక మాస పత్రికను ప్రారంభించారు.

1885లో అఖిల భారత జాతీయ కాంగ్రెస్ స్థాపితమైంది. ఆ కాలంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి సంపాదకత్వంలో "స్వరాజ్య" పేర ఒక పత్రిక ప్రారంభమైంది. ప్రజలలో జాతీయ భావాలను రేకెత్తించేందుకు ఆ పత్రిక ఎంతగానో ఉపయోగపడింది. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాసాలు ప్రచురించినందున ఆయనకు కారాగార శిక్ష విధింపబడింది.

ఆ తర్వాత ఆంధ్ర ప్రాంతమంతా జాతీయ ఉద్యమం వ్యాపించింది. ఈ ఉద్యమానికి కేంద్రబిందువైన బందరులో 1902 ఫిబ్రవరి 1వ తేదీన శ్రీ కొండా వెంకటప్పయ్య. దాసు వామనరావు గారి సంయుక్త ఆధ్వర్యంలో "కృష్ణాపత్రిక" స్థాపించబడింది. ఆ తర్వాత 1900లో ముట్నూరి కృష్ణారావు ఆ పత్రికకు ప్రధాన సంపాదకత్వం వహించి దానిని జాతీయ వారపత్రికగా రూపొందించారు. ఆ

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**

## బాలశౌరిరెడ్డి గారి సంక్షిప్త పరిచయం

రెడ్డిగారు 1950 నుండి 1964 వరకు ట్రైనింగ్ కాలేజి ప్రిన్సిపల్‌గా అక్కడి మాసపత్రికలకు సంపాదకులుగా వుంటూ ప్రచార సభ పరీక్షలకు పాఠ్య పుస్తకాలు రచించారు. 1965 నుండి 1988 వరకు "చందమామ" (హిందీ ఎడిషన్)కు సంపాదకులుగా వ్యవహరించారు. 1990 నుండి 1994 వరకు భారతీయ భాషా పరిషత్ కలకత్తాలో డైరెక్టర్‌గా బాధ్యతలు వహించి 23 సెమినార్లు నిర్వహించి 52 మంది భారతీయ భాషా రచయితలను సత్కరించారు. 1945 ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ అధ్యక్షులుగా నియమింపబడ్డారు. తమిళనాడు హిందీ అకాడమీ అధ్యక్షులుగా 1998నుండి ఈనాటి వరకు ఆ పదవిని నిర్వర్తిస్తున్నారు. 2000 నుండి 2007 వరకు హిందీ సాహిత్య సమ్మేళన– ప్రయాగ గౌరవాధ్యక్షులుగా పనిచేశారు. భారత ప్రభుత్వపు అనేక శాఖలకు హిందీ సలహా సభ్యులుగా వున్నారు. ప్రస్తుతం భారతప్రధాని అధ్యక్షతన ఏర్పడిన కేంద్రీయ హిందీ సమితిలో సలహా సభ్యులుగా వున్నారు.

### గ్రంథ సాంగత్యం - విదేశీ యాత్రలు

రెడ్డిగారు యింతవరకు హిందీలో 72 తెలుగులో 18 గ్రంథాలు రచించారు. భారతప్రభుత్వం అకాడమీల ద్వారా 32 పురస్కారాలు అందుకొన్నారు.

అమెరికా, ఇంగ్లాండ్, మారీషస్, సూరినామ్, శ్రీలంకా, నార్వే, డెన్మార్క్‌లు పర్యటించారు.

### పరిశోధనలు

బాలశౌరిరెడ్డి గారి రచనలపైన 17 పిహెచ్‌డిలు, 9 ఎమ్.పిల్‌లు యింత వరకు చేయబడ్డాయి.

కాలంలోనే డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు కొంపెల్ల హనుమంతురావుగారు కృష్ణాపత్రిక బాధ్యత వహించి దానిని జాతీయ ఉద్యమానికి కేంద్రంగా రూపొందించారు.

కర్నూలులో ఆంధ్రరాష్ట్రం ఏర్పడే ముందు ప్రకాశం పంతులుగారు మద్రాసులో 'ప్రజా పత్రిక' ప్రారంభించారు. ప్రకాశం గారు ముఖ్యమంత్రి కావడంతో ఆ పత్రిక మూయబడింది. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగు- ఇంగ్లీషు భాషల్లో స్థాపించిన "స్వరాజ్య" పత్రిక జాతీయ ఉద్యమానికి తోడ్పడడమే గాక అనేకమంది గొప్ప పాత్రికేయులను, సంపాదకులను తయారుచేసింది. 1925లో సురవరం ప్రతాపరెడ్డిగారు "గోల్కొండ" పేర ద్వై వార పత్రికగా ప్రారంభించి అనంతరం దినపత్రికగా రూపొందించారు. తెలంగాణాలో ఈ పత్రిక భాష, సాహిత్యం, సంస్కృతి వికాసానికి, ఆంధ్ర మహాసభ ఉద్యమానికి బాటలు వేయడంలో సఫలీకృతమైంది.

"ఆంధ్రపత్రిక" దినపత్రికా ప్రపంచంలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత ఆంధ్రప్రభ, విజయప్రభ, ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, ప్రజాశక్తి, విశాలాంధ్ర, వార్త, సాక్షి, సూర్య లాంటి అనేక దినపత్రికలు వెలువడి భారతీయభాషా పత్రికారంగంలో తెలుగు తన సమున్నత స్థానాన్ని సంపాదించుకోవడంలో సఫలీకృతమైంది. అంతేకాక భాష, సాహిత్య, సంస్కృతి పరంగానేగాక, సంగీతం, నాటకం, సినిమా, వైద్య విజ్ఞాన రంగాల గురించి కూడా కోకొల్లలుగా పత్రికలు వెలువడ్డాయి.

పత్రికారంగం ప్రారంభదశలో సాంఘిక వికాసానికి ఆలంబనగా రూపొందినా క్రమంగా జాతీయ ఉద్యమాలకు బాసటగా నిలబడి ప్రజల్లో జాతీయ భావాలు ప్రోదిచేయడంలో సఫలీకృతమైనాయి. తర్వాత సినిమా రంగం, క్రీడలు, సంగీతం, కళలు, ఆర్థిక రంగం ఈ విధంగా బాలలకు పఠనాశక్తి కూర్చుటకు జీవితం, సమాజం ఔన్నత్యానికి అవసరమైన అన్ని విషయాలను గూర్చి పత్రికలు వెలువడ్డాయి.

ఈనాడు దినపత్రికలు ఒకే కేంద్రం నుండి గాక జిల్లాలు, పట్టణాలనుండి కూడా అనేక ఎడిషన్లతో వెలువడుతున్నాయి. ప్రింట్ మీడియా సాధించిన అభివృద్ధి పత్రికారంగ వికాసానికి ఒక వరంలా భాసిల్లుతోంది. పత్రికారంగం ఎంతోమందికి జీవనోపాధి కల్పిస్తోంది. అయితే ఒకప్పుడు పత్రికలు ప్రజా సంక్షేమం, సాంఘీకాభివృద్ధిని కాంక్షించడమే గాక దేశ సౌభాగ్యాన్ని లక్ష్యంగా భావించేవి. ఆనాడు వ్యక్తులు సంస్థలు కొన్ని ఆదర్శాల కోసం పత్రికలు నడిపారు.

స్వాతంత్ర్యనంతరం పత్రికా నిర్వహణలో అనేక రకాల ఒడు దుడుకులను ఎదుర్కోవలసి వస్తోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం 15వ ప్రెస్ యాక్ట్ ద్వారా పత్రికలపైన ఆంక్షలు విధించడం జరిగింది. ఒక పౌరునికి ప్రాథమిక హక్కుల్లో వాక్ స్వాతంత్ర్యం వుందని మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) ఎ చెబుతోంది. ఈనాడు ప్రపంచంలోని ప్రజాస్వామ్యదేశాలన్నిలోనూ పత్రికా స్వేచ్ఛ కాపాడబడుతోంది.

పత్రికలు ప్రభుత్వం, ఇతర సంస్థల్లోనూ పొడచూపుతున్న లోటుపాట్లను ఎత్తిచూపి ప్రజలకు ప్రయోజనాన్ని కలిగిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛను కాపాడడంలో ఇదొక్కటి చక్కటి సంప్రదాయం. అయితే, ప్రజలందరికి వర్తించే చట్టాలు, న్యాయాలు, నేరాలు పత్రికలకు కూడా వర్తిస్తాయి. ఆ విధంగా పత్రికలు చట్టానికేమీ అతీతం కాదు.

ప్రజాస్వామంలో 'ఫోర్త్' ఎస్టేట్‌గా పరిగణింపబడుతున్న పత్రికారంగం వెర్రి తలలు వేస్తుంటే, ప్రజలు న్యాయం కోసం ఎవరిని అర్థించో విషాద సంఘటనలు జరిగినపుడు కొంతమంది పాత్రికేయులు ప్రత్యర్థులపై పగసాధించే విధంగా వార్తలు వ్రాయడం జరుగుతోంది.

ఎన్నికల సమయంలో ఎగ్జిట్‌పోల్స్, ప్రిపోల్ విషయంలో పత్రికలు, ఛానల్లు పక్షపాతధోరణిని అవలంబిస్తున్నాయి. ఒక వర్గానికి విశేష ప్రాధాన్యతనిస్తూ వార్తలను ప్రచురిస్తున్నాయి. అలాంటి వార్తలను ప్రచురించకుండా ఆపివేసేందుకు లంచాలు తీసుకోవడం పత్రికారంగంలో ఆనవాయితీగా మారిపోతోంది. ఇలాంటి ధోరణులను అరికట్టేందుకు పత్రికారంగానికి సంబంధించిన కార్యకలాపాలను పరిరక్షించేందుకు వాటికి నిర్దేశించిన సూత్రాలను అతిక్రమించే సందర్భంలో తగుచర్యలు తీసుకునేందుకు ప్రెస్ కౌన్సిల్ కొన్ని మార్గదర్శకసూత్రాలను రూపొందించింది. వాటిని అతిక్రమిస్తే చట్టరీత్యా తగుచర్యలు తీసుకునే అవకాశముంది.


ఈనాడు పత్రికలు ప్రసార మాధ్యమాలు అనేక రాజకీయ ఒత్తిడికి గురి అవుతున్నాయి. సమాజ, రాజకీయ, ఆర్థిక రంగాలలో కూడా లంచగొండితనం పెరిగిపోతోంది. ఆ రకంగా వ్యక్తులు, వర్గాల మధ్య హింస చోటు పెరిగిపోతోంది. నిజంగా కలానికి కత్తిలాంటి శక్తి వుంది. కానీ ఆ శక్తి ఈనాడు కుత్తుకలు కోస్తూ దుర్వినియోగ మవుతోంది. పాత్రికేయుల శక్తిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రభుత్వం తరపున, ఇతరత్రా కూడా వాళ్లు ఒత్తిళ్లకు లోనవుతున్నారు. ఆలాంటప్పుడు పాత్రికేయులు తమ ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకుంటూ నైతిక విలువలకు భంగం కలుగకుండా వ్యవహరించాలి. అప్పుడే వారు నిజమైన పాత్రికేయులుగా పరిగణింపబడతారు. అది అంత సాధ్యమా?

– డా.బాల శౌరి రెడ్డి

# సంగీత సరస్వతి నేదునూరి కృష్ణమూర్తి మహోదయులు

శ్రీపాద పినాకపాణి శిష్యులు కావడం ఎంతో పూర్వజన్మసుకృతం ఉంటేగానీ కలుగదంటారు. సంగీత సరస్వతి నేదునూరి కృష్ణమూర్తిగారు. గురువును మించిన శిష్యులయ్యుండీ, గురువును గుండెల్లో దాచుకుంటున్న సంగీత విద్వణ్మణి. కర్నూలులో జరిగిన శ్రీ పాద పినాకపాణిగారి శతసంవత్సర వేడుకలకు వెళ్ళారు. గురువుగారి హృదయం నవనీతం అన్నారు.

తెలుగు భాష తియ్యందనాన్ని నింపుకుని దాక్షిణాత్య కర్ణాటక సంగీతానికి ఆయన చేవ్రాలు అంటూ గురువందనం చేసారు. శ్రీ మద్గురువులు శ్రీ పాద పినాకపాణిగారిని మన ప్రభుత్వం దత్తత తీసుకోవాలి. ఆయన నిరాడంబరత, నిబద్ధత, శిష్యులపట్ల ప్రేమ శిఖరాగ్రస్థాయిలో ఉంటుంది. మొన్న కర్నూలులో వందవ పుట్టినరోజును శతసహస్రమానంభవతి- అని అందరూ అభినందించారు. ఆ మహామహోపాధ్యాయుని జీవితం ఇకమీదట మరింత సాఫీగా జరుగుటకు ప్రభుత్వం పూనిక వహించడం అత్యవసరం అన్నారు.


సంగీతవిద్మణి నేదునూరి కృష్ణమూర్తి

శతసంవత్సరతేజోభూతులూ, శరత్కాల చంద్రునిలా ముఖం తేజరిల్లుతున్న సందర్భంలో పులకరిస్తూ, ప్రముఖాంధ్ర ఒక పొరపాటు చేసినందుకు క్షంతవ్యులం. గురుశిష్యుల తేజఃశీలురు- తేడా గ్రహించని ప్రముఖాంధ్ర పేజీనలంకరించేవారు శ్రీ పాదపినాకపాణిగారి అభినందన వ్యాసంలో సంగీత విద్వన్మణి నేదునూరి కృష్ణమూర్తిగారి చిత్రం వేసారు. పొరపాటు కూడా తప్పే. ఇందుకు సంబంధించిన తప్పుకు ఇరువురినీ క్షమించగోరుచున్నాం.

(పొరపాట్లు జరుగుతున్నప్పుడు కొందరు సూటీపోటీ మాటలతో తెలియచేస్తారు. ఎందరో మహానుభావుల్ని గూర్చి వినడం తక్క దర్శించలేదు. ఏదోభావం పెట్టుకుని గోరంతలు కొండంతలు చేసేవారు, మా నిర్మలమైన నిష్కామమైన అంతఃకరణను గ్రహించాలి. ఎదుటివారి తప్పులెన్నేవారికిది బోధపడకపోవడం విచారకరం.)

## దాక్షిణాత్య సంగీతానికి పినాకపాణి చేవ్రాలు

శ్రీ పినాకపాణి శిష్యుణ్ణి కావడం పూర్వజన్మ సుకృతం. ఆయన హృదయం నవనీతం. తెలుగుభాష తియ్యందనాన్ని నింపుకొన్న దాక్షిణాత్య సంగీతానికి ఆయన చేవ్రాలు. శ్రీ పినాకపాణిని మన ప్రభుత్వం దత్తత తీసుకోవాలి. వందోపుట్టినరోజు జరుపుకున్న ఆ మహామహోపాధ్యాయుని జీవితం ఇకమీదట మరింత సాఫీగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలి. అది అత్యవసరం.

– సంగీత సరస్వతి నేదునూరి కృష్ణమూర్తి, పినాకపాణి శిష్యులు



# బ్రహ్మాండ ఆహ్లాద ప్రహ్లాద నారద తుంబుర రామ ప్రసాదరాగమూర్తి త్యాగరాజ వాగ్గేయకారంభజే!

# ప్రక్కల నిలబడి కొలిచే ముచ్చట బాగదెల్పరాదా!

## త్యాగరాజు ఆర్తిని, పరమపావన రామనామకృతిని 70 సంవత్సరములుగా పట్టు విడవకుండా కీర్తిస్తున్న తిరుపతి శ్రీ త్యాగరాజ ఉత్సవసంఘం.

### -సంగీత, నృత్య, వాద్య కచ్చేరీలూ! సంగీత విద్వణ్మణి సత్కారాలూ-

త్యాగరాజు గారు దేహం విడిచి వెళ్లినా, ఆయన్ను విడనాడని రాగసుధా రసజ్ఞులెందరో ఉన్నారు. తంజావూరు సమీపంలో తిరువాయూరు నందు జీవిత కాలమంతా అక్కడే గడిపారు. ఆయన వ్రాసి, స్వరం కట్టిపాడిన కీర్తనలు వేలకొలదీ ఉన్నాయ్. వారే రాగం కట్టి, తాళం చెప్పి అరిటిపండు వొలచి తొక్కతీసి, నోటి కందించిన చందాన, అతి సులభమైన తెలుగులో, వేద ఉపనిషత్తులసారమంతా, శ్రీరామచంద్రుని భక్తితో సంగమించి పాడిన కీర్తనలు గిరులూ, తరువులూ, నదులూ నదాలు, 86 లక్షల జీవకోటి ధరిణిపై జీవనయానం సాగించువారికి 'రాగసుధారస రామగానపానమును జుర్రుకుంటూనే ఉంటారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల వారు సహితమూ పరవశులైన, అవుతున్న సంకీర్తనములివి.

రాగసుధారసపానము చేసి రంజిల్లవే మనసా! యని ఆయన కీర్తించినట్లు- ఇపుడు యావద్భారతదేశములోనూ వారికీర్తనా సభలు నవరాత్రి మహోత్సవముల్లా జరుపుకుంటున్నారు.

కౌసల్యా సుప్రజారామా పూర్వా సంధ్యా ప్రవర్తతే, ఉత్తిష్ఠ నర శార్దూలా కర్తవ్యం దైవ మాన్హికమ్! అని గాయత్రీ శ్లోక మంత్ర ద్రష్ఠ విశ్వామిత్రుడు సహితమూ రామనామ పానముతో వేంకటేశ్వర సుప్రభాత నిత్యసేవతో వేంకటనాధుడు మేలుకొంటున్న తిరుపతి క్షేత్రములో త్యాగరాజమందిరము నిర్మించి, 70 సంవత్సరాల్నుంచీ త్యాగరాజు రాగసుధారస సేవను 11 రోజుల పాటు నిత్యసంకీర్తనా పారాయణోత్సవంగా చేస్తున్న శ్రీ త్యాగరాజస్వామి ఉత్సవ కమిటీవారిని అభినందించలేకుండా ఉంటున్నాను. ఆ పదకొండు రోజులూ ఆ త్యాగరాజమందిరం తిరువారూరే! 70 సంవత్సరాల క్రితం కృష్ణస్వామి ప్రభృతులుచే చిన్నగా ప్రారంభింపబడిన యీ సభ, తిరుపతి పట్టణ నడిబొడ్డు నొక సువిశాల స్థలమును సంపాదించి, అందు ఓ చిన్న ఆలయమున త్యాగరాజ స్వామిని ప్రతిష్ఠించి నిత్యదీప, ధూపారాధనములను చేస్తూ, సంగీత సభల నిమిత్తార్థమై ఓ సువిశాలమైన హాలును నిర్మించి, ప్రతీ సంవత్సరమూ జులై నెలలో త్యాగరాజు సంకీర్తనా, నృత్య సభలను వాద్యగోష్ఠులను జరుపుతున్నారు.

ఈ సంవత్సరం జులై 29 నుంచీ ఆగష్టు 8 వరకూ సాయంత్రం 6గం॥లనుంచీ రాత్రి 9.30 గంటలవరకూ మూడు సంగీత సభలను నిర్వహిస్తూ సుప్రసిద్ధ గాయక, గాయనీ మణులను రావించి సంగీత సభలు జరుపడం సుసాధ్యమైన విషయం కాదు. ఏడు దశాబ్దముల నుంచీ ఈ సంగీత సభలు జరుగుతున్నా

## భీమాస్ రఘులోని చిరకాల కోరిక!




ఎంతో విశాలప్రాంగణం ఉన్న త్యాగరాజు మందిరమును పడగొట్టి, రెండు మూడు అంతస్థుల భవనంగా తీర్చిదిద్దుతూ, ఏ.సి.జనరేటర్లను అమర్చి, వివాహమండపంగా పునర్నిర్మిస్తే లక్షల కొద్దీ ఆదాయమూ వస్తుంది. నెలరోజులపాటు నిర్విరామంగా త్యాగరాజ సంగీతోత్సవాలను బ్రహ్మాండంగా జరుపవచ్చునని ఆయన సంకల్పం. ఆ సంకల్పం నెరవేఱగలదని పద్మావతీ శ్రీనివాసుని అనుగ్రహం కలుగుతుందని నా నామ్మకం.

త్యాగరాజు తిరుమల వచ్చినపుడు తిరుమల శ్రీవారి గర్భాలయంలో తెరవేసి ఉంచారు. అడుగుపెట్టగానే ఆనందపులకితుడైన త్యాగరాజుల వారు ఆత్రంతో స్వామిని సందర్శించాలని అప్పటికప్పుడు ఆశువుగా 'తెరతీయగా రాదా, నాలో మత్సరమను తెరతీయగా రాదా' అనే సంకీర్తనం చేయగానే- వెంటనే స్వామివారి ముందున్న తెర తొలగి కనులపండుగగా స్వామివారు దర్శనమిచ్చారు. గుడిలోని అర్చకులు కూడా ఆశ్చర్యపోయారు.

త్యాగరాజుగారికే అంత మహత్తర దర్శనమిచ్చి ఆనందాబ్ధిలో ముంచెత్తిన స్వామి, త్యాగరాజాంకితభక్తుడూ ధార్మికుడూ, ఇచ్చిన మాటకు కట్టుబడే భీమాస్ రంగనాధుని అభీష్టమును 'తిరుమలలోని' వేంకటేశ్వరుడూ, తిరుపతిలోని గోవిందరాజులు, కోదండరాముడూ, అమృతహృదయి అలిమేలు మంగమ్మా కనికరించారా?

తప్పక రఘు అభీష్టం నెరవేరుతుంది. నేను కళ్ళారా చూస్తానని నా విశ్వాసం.

ఈ భవనం దగ్గరనున్న కూడలిలో త్యాగరాజు స్వామి విగ్రహం నెలకొల్పితే ఎంతో బాగుంటుంది. ఆ పని భీమాస్ రఘు తలచుకుంటే చేయగలరు!



ఎల్వీ సుబ్రహ్మణ్యమును సత్కరిస్తున్న రఘురాం, భీమాస్ రఘు



సంగీత విద్వన్మణులతో రఘు

యంటే ఏడు కొండలవాని అశీస్సులే ప్రధానం. తిరుమల తిరుపతి దేవస్థానముల వారి సౌజన్య నిత్య సహకారము. భీమాస్ హోటల్ డీలక్సు అధినాధుడు కె.వి.రంగనాథ్‌ని అమేయ దక్షత, ఆయన సహచరుడు కంచి రఘురామ్, ఇతర కార్యవర్గ సభ్యులు ఏ.సుందరరామరెడ్డి, ఎం.దొరైరాజు, విద్యాసాగర్ వేణుగోపాల రెడ్డి, సుబ్రహ్మణ్యరెడ్డి, ఫల్గుణకుమార్ ప్రభృతుల అంకితసేవ త్యాగరాజు సంగీత ఉత్సవాలు త్యాగరాజు బ్రహ్మోత్సవాలుగా జరిపించడం తిరుపతిలోనే చూసాను.

తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం ఐఏఎస్ – ముఖ్యంగా గత రెండు త్యాగరాజ మహోత్సవాలకు శ్రీమాన్ రావడం ఎంతో విశేషం. ఆయనెంత సహృదయుడో, అంతటి సంగీత హృదయుడు, సద్వాక్యపరుడు, సౌమ్యుడు, సంగీత సాహిత్యముల్లో కూడా ఆయనకు ప్రవేశమున్నది. ప్రారంభోత్సవం రోజున, సంగీత విద్వన్మణి బిరుద ప్రదానము చేసే సమయమున (ఈ సంవత్సరం మల్లాది సూరిబాబు గారికి సంగీత విద్వన్మణి బిరుద ప్రదానం చేసారు) ఎల్వీ సుబ్రహ్మణ్యం ఉపన్యాసం ఎంతో సరళంగా ఉన్నది. సంగీతం, కళలపై అంకిత భావమున్నది. ఇవి త్యాగరాజ సంకీర్తనా బ్రహ్మోత్సవాలనే భావించాలి.

*If you want Comfortable Stay-*
*Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114

## తొలి మద్రాసు అందాల భామ మిస్ మద్రాసుగా ఎన్నికైన అందాలగాత్ర శిరోమణి

# టంగుటూరి సూర్యకుమారి!



**టం**గుటూరు ప్రకాశం పంతులుగారి సోదరులు శ్రీరాములుగారు అనుంగు కుమార్తె అందాలవారాసి, లలితగాన కళావిదూషిణి కుమారి టంగుటూరి సూర్యకుమారి మూడో ఏట నుంచే పాటలు పాడడం ప్రారంభించింది. తెలుగు సాంప్రదాయ కట్టు బొట్టులపై విశేషమైన ఆసక్తి కల సుందరభామ. మద్రాసు వచ్చి, రాజమండ్రివారి తెలుగుపిల్లలానే చలాకీగా ఉండేది. పదమూడేళ్ళ ప్రాయంలోనే 'రైతుబిడ్డ' సినిమాలో నటించింది. ముక్కామల నిర్మించిన 'మరదలు పిల్ల' చిత్రంలో నాయకిగా నటించింది. 'కృష్ణప్రేమ'లో పూర్తి పొడుగు చేతుల చొక్కా తొడుక్కుని నారదపాత్రను పోషించింది. తెలుగు హిందీ భాషల్లో 25 చిత్రాల్లో నటించినా, గాయనిగానే ఆమె ప్రసిద్ధి పొందింది. మా తెలుగుతల్లికి మల్లెపూదండ, పాడవ్వేరాట్నమా ప్రణయభారతగీతి, ఇలాటి ఎన్నో దేశభక్తి గీతాలను శ్రావ్యంగా పాడిన గాయనీమణి. ఇప్పటికీ ఆమెకెవరూ సాటిలేరని ఏనాడో నిరూపించుకుంది.

1952సం॥ములో మిస్ మద్రాసు అందాల రాణిగా ఎన్నికైంది. ఆమె ఖ్యాతి లండన్ వరకూ ప్రాకింది. 1960 సం॥ములో లండన్ ఇండియన్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్సు సంస్థను స్థాపించి ఆంగ్ల నాటకాలను ప్రదర్శించింది. ఆమె సంగీత సభలు చేస్తే తండోపతండాలుగా జనం వచ్చేవారు. 50 సం॥ముల వయసు పైబడిన తరువాత ప్రఖ్యాత చిత్రకారుడు ఎరాల్డు ఎల్విన్‌ను పెండ్లాడి అక్కడే స్థిరపడిపోయిన అందాల తెలుగురాశి గానకోకిల. అక్కడనే కీర్తి ప్రతిష్టలతో పరమపదించారు.

# గూటిలోని చిలుక కున్న మనస్సు స్థిమితం మనిషికి లేదు! ఎందువలన?

**గూ**టిలో చిలుకేదిరా; అన్నా గూడూ చిన్నాబోయెరా? అనే ఏదో వెలితిని వెదికే మనసు, గూటికి చిలుక చేరినప్పుడు దానిపై చింత ఉండదు. లేనప్పుడున్న వెలితి ఉన్నప్పుడు తెలియదు. మనమూ మనసూ వేరంటామా? ఏమో? మనసుకు మనం ఆశ్రయం కల్పిస్తున్నామా! తెలియదు. కానీ మనస్సు మనస్సులో లేదంటాం. అసలింతకీ మనసు అనేది ఉందా? ఇలాంటి ప్రశ్న వేసుకోవడం వలన మనసులేమితనం అనిపిస్తుందా?



ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఉంటూంటే, మనసు ఎక్కడో చిక్కుపడి పోతుంది. చిలుకగూటి నందు ఉన్నప్పుడు ఆలోచించని మనసు, చిలుక గూటిలో లేనప్పుడు ఆలోచనకు వస్తుంది. అలౌకిక, పార లౌకిక విషయాలపై మనసు పరుగిడుతూ ఉంటుంది. ఆ పరుగు వేగం అపారం. అందుకే అన్ని వేగాల కన్నా మనో వేగపు వేగం ఎక్కువ అంటారు పెద్దలు. మనం ఆకాశంలోని చుక్కలను లెక్కిస్తూంటాం. గ్రహయానం చేయాలనుకుంటాం. నిత్యమూ చెలరేగుతూన్న సమస్యల పట్ల ఆలోచించం. ఆలోచిస్తూ చిక్కుల్లో చిక్కుతాం. కానీ ఆలోచించి దారపు ముడులను సున్నితంగా సమస్యను విప్పే ఆలోచన చేయం. భగవంతు దున్నాడని బల్లగుద్ది వాదిస్తాం. కానీ ఆ భగవంతుణ్ణి స్మరించే సమయం చిక్కక ఆలోచిస్తాం. అన్నిటికీ ఆలోచనే తప్ప ఆచరణలో శ్రద్ధ చూపం. తద్రీత్యా అలజడి, ఆందోళన, ఆవేదన, భయం, గుండె దడ, చిరుచెమట, నెత్తురు వేగం, నెన్నెదురు అదురు; అశాంతి, ఆదుర్దా, అగమ్య గోచర స్థితి, వ్యామోహం – వెరశి గందరగోళ స్థితి. మరింకెప్పుడు మనసుకు శాంతి? అగోచరం! చిలుకా నీవైనా చెప్పవే!

# జి.వి. రావ్ పేజీ

(గోటేటి వేంకటేశ్వరరావు)

అత్యంత దీక్షతో ప్రజాసేవ చేసేవారే నిజమైన పరిపాలకులు. బీదలు, నిరక్షరాస్యులు, అమాయకులు, బాధాపీడితులు వీరి సేవే భగవంతునికి ప్రియమైనది. - స్వామి వివేకానంద



అమాయక ప్రజలను మభ్యపెట్టి వారికి అరచేతిలో స్వర్గం చూపించి మాటలగారడితో వశపరచుకొని వారికి స్వర్గం చూపిస్తూ ఏడిపించుకుని తింటున్నారు ప్రస్తుత పాలకులు, నాయకులు. అదీగాక ప్రజాసేవ చేస్తాం అంటూ గద్దెనెక్కి వారి జీవన పర్యంతమూ ఆస్తిపాస్తుల కోసం, వాటి సంరక్షణ కోసం, తరతరాలకు సరిపడేంత కూడబెట్టడం కోసం ఆపసోపాలు పడుతున్నారు. కన్ను మూసేవరకూ కూడా కాసుల కాంక్ష తప్ప – ప్రజల గురించి ఆలోచించే ఆకాంక్ష వారికుండటం లేదు. ఇవన్నీ ఎందుకు రాయవలసి వచ్చిందంటే ప్రస్తుత రాజకీయ పరిణామాలను చూస్తే సిగ్గుగా వుంది. వికలాంగుల ట్రస్టును ఏర్పరచి వారికి పరికరాలు ఇచ్చినట్టు లెక్క చూపించి నామంపెట్టి ఆ డబ్బును తస్కరించిన నాయకులు, అరచేతిలో స్వర్గం చూపించి పేద రైతుల భూములను ఆక్రమించుకుని మోసం చేసిన నాయకులు, ఇదేమని అడిగితే కాలు చేయి విరగకొడతానని బెదిరించే నాయకులు, పోలీసులను ఇంటి బంట్రోతులుగా వాడుకునే నాయకులు, మానభంగం చేసే నాయకులు, దేవుని సొమ్ము కాజేసే నాయకులు. హరిజనుల, దళితుల నిధులను స్వాహా చేసే నాయకులు, ప్రభుత్వానికీ కట్టవలసిన టెలిఫోన్ బిల్లులు, ఇన్‌కంటాక్సులు కట్టని నాయకులు, దొంగ సర్టిఫికెట్లను సృష్టించే నాయకులు, ఆఖరికి ఎలక్షన్ రిజల్ట్‌లు కూడా తారుమారు చేసే నాయకులు మనకు వున్నారు. 'హార్వర్డ్' మన్‌మోహన్ గారు ఇటువంటి నాయకులందరికి (ప్రస్తుతం మంత్రి పదవులలో) పదోన్నతులు కూడా కల్పించారు. గాంధీ గారి ఆశయాల్ని, అంబెద్కర్ చట్టాల్ని చెత్తబుట్టలో వేసేసారు. ఎవరు ఎంత ఎక్కువ డబ్బు సంపాదిస్తే వాడు ఉత్తమ నాయకుడు. ప్రకృతి సహజసిద్ధమైన నీరు, గాలికి కూడా మన దగ్గిర డబ్బులు వసూలు చేస్తున్నారు. నీరు కొనుక్కోనడమనేది సిగ్గుచేటు. మనిషికి కనీస అవసరమైన నీటిని సమకూర్చలేకపోవడం దారుణమైన విషయం. కూడు, గుడ్డ, నీడలేని మనుషులకు ఉచితంగా టి.వి.లు ఇస్తామనడం, ముతక బియ్యం ఉచితంగా ఇస్తూ వారిని సోమరిపోతులు గాను, అడుక్కుతినేవారిగాను చేసి వారి బుద్ధిని ఎదగనీయకుండా చెయ్యడం, ప్రస్తుత రాజకీయ నాయకుల నీచపు ఆలోచన. చదువుని ఉచితంగా చెప్పిస్తామని ఏ ప్రభుత్వమైనా చెపుతోందా? చెప్పదు. ఎందుకంటే చదివితే జనం తెలివైనవారు అవుతారు. అందుకని వారు చదువు లేనివారిగా వుండడమే వారి లక్ష్యం. అలాగే ప్రభుత్వాలు, ఆసుపత్రులు, విద్యాలయాలు నడపవలసినది పోయి సారాయి అంగడిలు ప్రతి వూరిలోనూ నడుపుతున్నారు. ఒక మంత్రిగారు దేవాలయాలకు బదులు మరుగుదొడ్లు నిర్మించండి అన్నాడు. ఎంత సిగ్గుచేటు మాట. ప్రజలకు ఇళ్ళైతే ఇవ్వలేకపోయారు. వారికి కనీసం మరుగుదొడ్లయినా సమకూర్చలేకపోయాయి ఈ ప్రభుత్వాలు. ప్రతీ నాయకుడు, మంత్రి వారి ఇంటి మరమ్మత్తులకు (ప్రజల ధనాన్ని) ప్రభుత్వం నిధుల నుండి లక్షలు, కోట్లు ఖర్చుపెడతారు కాని మరుగుదొడ్లు మాత్రం కట్టలేరు. కనీసం వారి కార్యకర్తలకు మా నాయకుల కటౌట్లకు బదులు మరుగుదొడ్లు కట్టించమని చెప్పవచ్చు కదా. ఇంకొక ప్రభుత్వం అయితే అప్పనంగా అల్లుడుగారికి ప్రభుత్వ ఆస్తిని వెంట్రుక మాత్రంగా భావించి అప్పచెప్పింది. ఇదివరకు నాయకులకు భయం వుండేది, సిగ్గు వుండేది. ఇప్పటి వారు అవన్నీ విడిచిపెట్టేశారు. ఒక ఎం.పి.గారు 50 రూపాయలకు టోల్ కట్టకుండా పెద్ద తుపాకి పట్టుకుని అక్కడున్న వారినందరిని బెదిరించాడు. ఇంకొక నాయకుడు అవినీతి ఆధారాలు బయటపెడితే జర్నలిస్టును అందరి సమక్షంలో నీ అంతుచూస్తా అంటూ బెదిరించాడు. అదే నాయకుడు రక్తపాతం జరుగుతుంది జాగ్రత్త అంటూ బెదిరించాడు. ఆయన మన దేశపు లా మినిస్టర్. ఆయన చేసిన పనిని మెచ్చుకుని మన్‌మోహన్‌సింగ్ గారు ఆయనకు పదోన్నతి కల్పించారు. ఇది హాస్యాస్పదంగా లేదు. ఇంకొక నాయకుడు "నా దగ్గరికి వస్తే మీ కెమెరాలను బద్దలుకొడతానని కెమెరాల సాక్షిగా అందరి ఎదురుగా చెప్పాడు. నాయకుడి లక్షణం మొదట నిబద్ధతతో మెలగాలి. ఆగ్రహాన్ని, అసహనాన్ని పక్కన పెట్టాలి. ఆత్మనిగ్రహం, నమ్రత, ధర్మనిరతి ఉండాలి. ఉద్రేక ఉద్వేగాలను అదుపులో పెట్టుకుంటూ సామరస్యంగా నడుచుకోవాలి. విలువలు లేని నాయకుడు వింత పశువు. నాతోటివారు అవినీతిలో అందలం ఎక్కుతూంటే నేను నిజాయితీగా వుంటే ఏమీ లాభం, ఇదే ప్రతీవాడు అడిగే ప్రశ్న. వారికి నేనిచ్చే జవాబేమిటంటే? ఎలెక్షన్ల సమయంలో ఓటు అడగడానికి వచ్చినప్పుడు నేను అవినీతి పరుడని, మీరు ఓటు వేస్తే నేను సంపాదించుకోవాలన్నంత సంపాదించుకున్నాక సమయం వుంటే మీగురించి ఆలోచిస్తానని చెప్పి ఓటు అడిగి గెలిచారా. అది ప్రజల కర్మ అని వదిలేద్దాం. కాని నిజం చెప్పి ఓటు అడగండి. జీవితంలో విలువలకు పట్టం కట్టలేకపోతే మానవ జీవితం వ్యర్థం. మనం జీవితంలో విలువలు ఆచరించలేకపోతే రాబోయే తరానికి మనం ఇచ్చే వారసత్వ సంపద – అవినీతి, శత్రుత్వం, స్వార్థం, బాధ్యతా రాహిత్యం. కాబట్టి నాయకులారా, అమాయక ప్రజలను పీడించి తిన కుండా, అతిగా తింటే అజీర్తి అని గుర్తుపెట్టుకుని పేదల ఋణం తీర్చుకోండి. ఉపనిషత్తులలో నాలుగు ఋణాల గురించి చెప్పారు. అవి పితృఋణం, ఋషిఋణం, దేవఋణం, నరఋణం. నర ఋణం అంటే సమాజానికి మనం తీర్చవలసిన ఋణం. సమాజంలో వున్న బడుగు వర్గాలకూ, దీనులకూ, అభాగ్యులకూ సేవ చేసి ఋణం తీర్చుకోవాలి. కనీసం వారి కనీస అవసరాలన్నా గమనించాలి. ప్రస్తుత నాయకులందరూ వారు కొల్లగొట్టిన ఆస్తిలో సగం దానం చేసినా ఈ దేశం సంపన్నం దేశం అవుతుంది. ఆ తరుణం కోసం ఎదురుచూస్తున్నాను. ●